
సీఎం సభకు చంటి పిల్లలను ఎత్తుకొని వస్తున్న మహిళలు


సీఎం కేసీఆర్ సభకు కాలినడకన తరలివస్తున్న మహిళలు


సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని తన సెల్ ఫోన్‌లో బంధిస్తున్న యువతి


సీఎం కేసీఆర్ సభకు భారీగా హాజరైన జనం

# జనసంద్రంగా మారిన చేర్యాల

చేర్యాల పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ బహిరంగ సభ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్‌ను నింపింది. ప్రతిపక్ష నాయకుల గుండెల్లో సీఎం కేసీఆర్ సభ గుబులు పుట్టించింది. పుట్టల్లో నుంచి ఉసిళ్లు బయటకు వచ్చినట్లు.. మేడారం సమ్మక్క జాతరకు పోయినట్లు జనమంతా గులాబీ జెండాలను చేతిలో పట్టుకొని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట, జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల నుంచి డప్పుచప్పుళ్లతో ఆటపాటలతో సందడి చేసుకుంటూ ర్యాలీగా తరలివచ్చారు. చేర్యాల చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో జనం తండోపతండాలుగా సభకు తరలివచ్చారు. చిన్నా.. పెద్ద అనే తేడా లేకుండా మధ్యాహ్నం ఒంటి గంటకే అన్ని గ్రామాల నుంచి జనం వివిధ వాహనాల్లో సభాస్థలికి చేరుకున్నారు. కళాకారులు తమ కళారూపాలను ప్రదర్శించుకుంటూ సభకు చేరుకున్నారు. సీఎం కేసీఆర్ సభకు చేరుకునేంతవరకు మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న తదితర కళాకారులు పాడిన పాటలు ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి. కళాకారుల ఆటపాటలకు అనుగుణంగా బీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండాలు ఊపుతూ డ్యాన్స్‌లు చేశారు. సీఎం కేసీఆర్ సభకు చేరుకోగానే సభలో గులాబీ పూల వర్షం కురిసింది. ఎటు చూసినా సభాస్థలి గులాబీమయంగా మారింది. సీఎం కేసీఆర్ ప్రసంగానికి సభలోని జనం నుంచి ఆద్యంతం అపూర్వ స్పందన లభించింది.

**- జిల్లా నెట్‌వర్క్, నవంబర్ 18**


సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని శ్రద్ధగా వింటున్న వృద్ధులు


ప్రజా ఆశీర్వాద సభకు హాజరై అభివాదం చేస్తున్న మహిళలు


పాట పాడుతున్న మిట్టపల్లి సురేందర్


కళాకారుల పాటలకు నృత్యం చేస్తున్న యువతులు


ముక్కెర తిరుపతిరెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం కేసీఆర్

## బీఆర్ఎస్‌లో చేరిన ముక్కెర తిరుపతిరెడ్డి

చేర్యాల, నవంబర్ 18 : కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు ముఖ్యనాయకులు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం చేర్యాల పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్కెర తిరుపతిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒగ్గు రాజు, చేర్యాల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వాపూర్‌కు చెందిన గిద్దల రమేశ్, యూత్ నాయకుడు రేకల రమేశ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## సీఎం కేసీఆర్‌కు కారు ప్రతిమ అందజేత

చేర్యాల, నవంబర్ 18 : చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగల ఏకానందం, మాజీ జడ్పీటీసీ ఉల్లెంగల పద్మ కలిసి కారు ప్రతిమను అందజేశారు.



## బీఆర్ఎస్ ప్రచార జోరు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 18 : గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. శనివారం 9,1వ వార్డుల్లో సీనియర్ నాయకుడు నర్సింగరావు, కౌన్సిలర్ బొగ్గుల చందుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌తో గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. గజ్వేల్ మరింత అభివృద్ధి జరుగాలన్నా, ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నా కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


గజ్వేల్ 9వ వార్డులో ప్రచారం చేస్తున్న సీనియర్ నాయకులు నర్సింగరావు, కౌన్సిలర్ చందు